

# ప్రజాస్ఫూర్తి

PRAJASPOORTHI TELUGU DAILY

తెలుగు దినపత్రిక

PS NEWS

మేడ్చల్ - మల్కాజిగిరి | ఎడిటర్ - గడ్డమీది బాలరాజు | బుధవారం 04-12-2024 | సంపుటి - 21 | సంచిక -226 | రూ : 4 | పేజీలు: 8




# ఎవరెన్ని కుట్రలు పన్నినా అభివృద్ధి ఆగదు

## హైదరాబాద్‌ను గ్లోబల్ సిటీగా మారుస్తాం

- హైదరాబాద్‌ను అభివృద్ధి పథంలో నడిపిస్తా
- నిధులు తెస్తరా? గుజరాత్‌కు వలసపోతారా?
- కిషన్ రెడ్డిని నిలదీసిన సీఎం రేవంత్ రెడ్డి
- మూసీ ప్రక్షాళనతో నిర్వాసితులకు అండగా ఉన్నాం
- నిద్రలు చేయడం మాని నిధులు తీసుకురండి
- ఒక్క రూపాయి కూడా కిషన్ రెడ్డి తీసుకురాలేదు
- హైదరాబాద్ అభివృద్ధికి కేంద్రం సహకారం కావాలి
- కేంద్రం నుండి రూ. 10 వేల కోట్లు తీసుకురండి
- పదేళ్లు తెలంగాణను భ్రష్టు పట్టించిన కేసీఆర్
- అప్పుల ఊబిలోకి నెట్టేసిన ఘనత కేసీఆర్‌దే
- రైజింగ్ ఉత్సవాలలో సీఎం రేవంత్ రెడ్డి
- హెచ్ఎండీఏ గ్రౌండ్స్‌లో రైజింగ్ ఉత్సవాల నిర్వహణ




హైదరాబాద్, డిసెంబర్3: హైదరాబాద్ గ్లోబల్ సిటీగా మార్చాలనేది తమ ప్రభుత్వం ముఖ్య ఉద్దేశమని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. గత ప్రభుత్వం మాయమాటలు చెప్పి తెలంగాణ రాష్ట్ర ప్రజలను మోసం చేసిందన్నారు. హైదరాబాద్ నగర సుందరీకరణకు ప్రత్యేక నిధులు కేటాయించి, నగరానికి కావలసిన మౌలిక సదుపా యాలపై తాము ప్రత్యేక దృష్టి సారించామన్నారు. హైదరాబాద్ లోని ఎన్టీఆర్ మార్గ్ వద్ద గల హెచ్ఎండీ ఏ గ్రౌండ్స్ లో హైదరాబాద్ రైజింగ్ ఉత్సవాలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడాది కావస్తున్న సంద ర్భంగా ప్రజా పాలన విజయోత్సవాల్లో భాగంగా రైజింగ్ ఉ త్సవాలను నిర్వహించారు. ఈ ఉత్సవాలలో భాగంగా తెలంగాణ సంస్కృతి

మిగతా 2లో..

## 5న ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ

- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా శ్రీకారం
- రాష్ట్రంలో 4 లక్షల 50 వేల ఇళ్ల మంజూరు
- ఒక్కో నియోజకవర్గానికి 3500 చొప్పున ఇళ్ల కేటాయింపు
- ఈనెల 6నుంచి గ్రామాల్లో అధికారులు పర్యటన
- లబ్దిదారులను గుర్తించనున్న అధికారులు
- మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ప్రకటన






**హైదరాబాద్, డిసెంబర్3 :** తెలంగాణ రాష్ట్రంలో డిసెంబర్ 5న ఇందిరమ్మ ఇళ్ల పథకానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా శ్రీకారం చుట్టబోతున్నట్లు రాష్ట్ర గృహ నిర్మాణ, రెవెన్యూ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మండలంలో మంగళవారం (డిసెంబర్ 03) వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్?తో కలిసి ఆయన విస్తృత పర్యటన చేశారు. ఈ సందర్భంగా రూ.3 కోట్ల 62 లక్షల విలువైన పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. అనంతరం జరిగిన సభలో మంత్రి మాట్లాడారు. రాష్ట్రంలో 4 లక్షల 50 వేల ఇళ్లను మంజూరు చేస్తున్నామని చెప్పారు. ప్రతి నియోజకవర్గానికి 3500 చొప్పున ఇళ్లను కేటాయిస్తున్నట్లు వెల్లడించారు. ఈ నెల 6వ తేదీ నుంచి గ్రామాల్లో అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి, లబ్ధిదారులను గుర్తించనున్నట్లు పేర్కొన్నారు. గతంలో అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం మిగతా 2లో..

## త్వరలోనే పంచాయతీ ఎన్నికల నగారా


- పంచాయతీరాజ్ చట్టసవరణపై ప్రభుత్వం కసరత్తు
- రిజర్వేషన్ల కాలపరిమితిలో మార్పుకు సన్నద్ధం
- కలెక్టర్, ఉప సర్పంచ్ అధికారాలకు కోతవిధించే అవకాశం




**హైదరాబాద్, డిసెంబర్3** తెలంగాణలో త్వరలోనే పంచాయతీ ఎన్నికలకు నగరా మోగనుంది. అయితే అది బీసీ కులగణన తర్వాతే. అందుకు ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. తెలంగాణలో 12,992 పంచాయతీలు ఉన్నాయి. సర్పంచ్ కాలపరిమితి ముగియడంతో స్పెషల్ ఆఫీసర్ పాలనలో పంచాయతీలు నడుస్తున్నాయి. బీసీ రిజర్వేషన్ల పెంచుతామని కాంగ్రెస్ సర్కార్ మిగతా 2లో..

## భవనాల లేఅవుట్ల అనుమతులు మరింత సరళం

- బిల్డ్ నౌ యాప్‌ను ప్రారంభించిన ప్రభుత్వం
- రియల్ రంగంలో హైదరాబాద్‌దే అగ్రస్థానం
- నిబంధనలు సరళతరం చేయాలన్న లక్ష్యం
- ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు వెల్లడి



**హైదరాబాద్, డిసెంబర్3** భవనాలు, లేఅవుట్ల అనుమతులకు 'బిల్డ్ నౌ' పేరుతో కొత్త ఆన్‌లైన్ విధానాన్ని తెలంగాణ ప్రభుత్వం అందుబాటులోకి తెచ్చింది. 'బిల్డ్ నౌ' పేరుతో ఏర్పాటు చేసిన యాప్‌తో పాటు, విధానాన్ని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి డి.శ్రీధర్‌బాబు మంగళవారం ప్రారంభించారు. సచివాలయంలో బిల్డ్ నౌ మిగతా 2లో..

## ఏక్‌నాథ్ షిండేకు డిప్యూటీ సీఎం పదవి

5న ప్రమాణస్వీకారం



ముంబై, డిసెంబర్3 మహారాష్ట్రలో ప్రభుత్వ ఏర్పాటు కొలిక్కి వచ్చినట్లు తెలుస్తోంది. మహారాష్ట్ర తదుపరి ముఖ్యమంత్రిగా దేవేంద్ర ఫడ్నవీసే ఖాయంగా మిగతా 2లో..



## సీనియర్ సిటిజన్లకు ఆదాయపు పన్ను రాయితీ లేదు

లోక్‌సభలో మంత్రి పంకజ్ చౌదరి స్పష్టీకరణ

న్యూఢిల్లీ, డిసెంబర్3 : సీనియర్ సిటిజన్లకు ఆదాయపు పన్ను రాయితీ కల్పించే ప్రతిపాదన ఏదీ పరిశీలనలో లేదని మిగతా 2లో..

## 'ఫంగల్' తుఫాను ఎఫెక్ట్.. తమిళనాడులో భారీ విధ్వంసం


- రాష్ట్రంలో సంభవించిన విపత్తు, భారీ నష్టం
- పరిస్థితులపై ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్‌తో ప్రధాని ఆరా
- రాష్ట్రానికి అన్ని విధాలా సాయం చేస్తామని హామీ



**విల్లుపురం, డిసెంబర్3 :** 'ఫంగల్' తుఫాను తమిళనాడులో భారీ విధ్వంసం సృష్టించింది. భారీ వర్షాలు, తుఫాను కారణంగా వరదలు రాష్ట్రంలో భారీ నష్టం కలిగించాయి. ఈ బీభత్సంలో చాలా మంది మరణించారు. రాష్ట్రంలో మిగతా 2లో..

## భారత్,చైనాల మధ్య సంబంధాలు బలోపేతం

- సరిహద్దుల్లో కలసి నడుస్తున్న ఇరు దేశాలు
- లోక్‌సభకు వెల్లడించిన విదేశాంగ మంత్రి జైశంకర్



**న్యూఢిల్లీ, డిసెంబర్3:** గతంలో కొంత మందగించినప్పటికీ, భారత్- చైనా సంబంధాలు ఇటీవల కొంత మెరుగయ్యాయని విదేశాంగశాఖ మంత్రి ఎస్.జైశంకర్ పేర్కొన్నారు. చైనా చర్యల కారణంగా 2020లో సరిహద్దు ప్రాంతాల్లో శాంతి, ప్రశాంతతకు భంగం వాటిల్లిందని, అప్పటినుంచి రెండు దేశాల మధ్య సంబంధాలు దెబ్బతిన్నాయన్నారు. సరిహద్దులో శాంతి, స్థిరత్వం లేకుండా ఇరు దేశాల మిగతా 2లో..

## ఢిల్లీకి రావాలంటేనే విసుగు కలుగుతోంది!


- కాలుష్యం కారణంగా ఇన్‌ఫెక్షన్ సోకుతుంది
- కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ కీలక వ్యాఖ్యలు



**న్యూఢిల్లీ,డిసెంబర్3:** దేశ రాజధాని ఢిల్లీలో కాలుష్యస్థాయి తీవ్రంగా పెరుగుతుండటంతో ఇక్కడకు రావాలంటేనే విసుగు కలుగుతోందని కేంద్రమంత్రి నితిన్‌గడ్కరీ అన్నారు. తనకు ఢిల్లీలో నివసించడం ఏమాత్రం ఇష్టం ఉండదన్నారు. కాలుష్యం కారణంగా ఇన్‌ఫెక్షన్ సోకుతుండటంతో తనకు ఢిల్లీకి మిగతా 2లో..

## హైడ్రాకు భారీగా నిధులు కేటాయింపు

రూ.50 కోట్ల నిధులు విడుదల చేస్తూ ఉత్తర్వులు




**హైదరాబాద్, డిసెంబర్3:** హైదరాబాద్ నగరంలోని చెరువులు, కుంటలు, పార్కుల సంరక్షణ కోసం ఏర్పాటు చేసిన హైడ్రా కు తెలంగాణ ప్రభుత్వం భారీ నిధులు కేటాయించింది. మంగళవారం, హైడ్రా కార్యాలయ నిర్వహణకు, వాహనాల కొనుగోలుకు రూ.50 కోట్ల నిధులు విడుదల చేస్తూ పురపాలక శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. హైడ్రా ఆవిర్భావం తరువాత జీహెచ్ఎంసీ పరిధిలోని పలు చెరువులు, కుంటలు ఆక్రమణల నుండి విముక్తి పొందాయి. అక్రమ నిర్మాణాలను కూల్చివేసి నగరంలోని పర్యావరణాన్ని కాపాడేందుకు ఈ సంస్థ నిరంతర శ్రమ చేస్తోంది. హైడ్రాకు మరింత మిగతా 2లో..

# అయ్యప్పను కొలవడం ద్వారా అష్టైశ్వర్యాలు కలుగుతాయి

*** కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్**



కుత్బుల్లాపూర్, (ప్రజా స్ఫూర్తి) : హరిహర సుతుడు అయ్యప్పను కొలవడం ద్వారా అష్టైశ్వర్యాలు కలుగుతాయని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అన్నారు మంగళవారం దుండిగల్ మున్సిపాలిటీ మల్లంపేట్ లోని 24వ వార్డు కౌన్సిలర్ అర్కల అనంత స్వామి ముదిరాజ్ కుమారుడు అర్కల ఓంకార్ (కన్నె స్వామి) ఏర్పాటు చేసిన అయ్యప్ప స్వామి మహా పడిపూజ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ ముఖ్య అతిథిగా హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ శరణు శరణు అయ్యప్ప అంటూ తనను నమ్మి కొలిచే భక్తులను కాపాడుకునే దైవం ఆ హరిహరసుతుడు అయ్యప్ప అని అన్నారు. శరనంటూ వచ్చే ప్రతి ఒక్కరినీ రక్షించే దైవం హరిహర సుత అయ్యప్ప అని అన్నారు. ఈ కార్యక్రమంలో దుందిగల్ కౌన్సిలర్ శంభీపూర్ కృష్ణ, స్థానిక నాయకులు, అయ్యప్ప స్వాములు తదితరులు పాల్గొన్నారు.


# కాంగ్రెస్ ప్రభుత్వ అన్ని రంగాలలో విఫలం



జిన్నారం,ప్రజాస్ఫూర్తి 03: రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రంగాలలో విఫలం చెందిందని బిజెపి నాయకులు ఆరోపించారు. జిన్నారం మండలం కేంద్రంలో బిజెపి బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమ అసెంబ్లీ ఇంచార్జ్ సీనియర్ నాయకులు నర్సింగ్ రావు, జిల్లా ఉపాధ్యక్షులు వంగేటి ప్రతాప్ రెడ్డి, మండల అధ్యక్షులు కొత్త కాపు జగన్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి ఆరు గ్యారంటీల పేరుతో ఎన్నో అబద్ధాలను ప్రచారం చేసి నేడు అధికారంలోకి వచ్చాక వాటిని విస్మరించారని ఆరోపించారు. అన్ని వర్గాల ప్రజలను ప్రభుత్వం మోసం చేసిందని విమర్శించారు. కాంగ్రెస్ వైఫల్యాలను ప్రతి గ్రామంలో ప్రజలకు వివరించడం కోసమే బీజేపీ బైక్ ర్యాలీ బహిరంగసభలకు శ్రీకారం చుట్టింది అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి వి రాజిరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శిలు ఎం రాజు వై వెంకటేష్ ముదిరాజ్ సీనియర్ నాయకులు నల్లగండ్ల అశోక్ తదితరులు పాల్గొన్నారు

# పట్టు వీడని విక్రమార్కుల్లాగా పని చేసే వాళ్లే విభిన్న ప్రతిభావంతులు

**కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్**





కుత్బుల్లాపూర్, (ప్రజాస్ఫూర్తి ) : పట్టుపడితే పని పూర్తయ్యేంత వరకు పట్టు వీడని విక్రమార్కుల్లాగా పని చేసే వాళ్లే విభిన్న ప్రతిభావంతులు అని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ అన్నారు. ప్రపంచ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం కుత్బుల్లాపూర్, గాజులరామారం మున్సిపల్ సర్కిల్ కార్యాలయాల్లో నిర్వహించిన కార్యక్రమానికి ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై విభిన్న ప్రతిభావంతులకు జ్ఞాపికను అందజేసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ తమ సాంస్కృతిక నాట్యంతో అందరినీ అలరించిన సాంస్కృతిక కళా బృందాన్ని ఎమ్మెల్యే అభినందించారు. అనంతరం ప్రజా సమస్యల పరిష్కారంలో ఎప్పుడూ ముందుండే పలువురు విభిన్న ప్రతిభావంతులను ఎమ్మెల్యే శాలువాతో సత్కరించడంతో పాటు ట్రై సైకిళ్లను ఎమ్మెల్యే చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విభిన్న ప్రతిభావంతుల స్వయం ఉపాధి కోసం 5 విభిన్న ప్రతిభావంతుల గ్రూపులకు ఒక్కొక్కరికి రెండు లక్షల చొప్పున రుణాలను అందిస్తూ చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ, జంట మున్సిపల్ సర్కిళ్ల ఉప కమిషనర్లు నరసింహ, మల్లారెడ్డి, మున్సిపల్ సిబ్బంది, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమం కోసం పనిచేసే నాయకులకు ప్రజల ఆశీర్వాదం ఉంటుంది

*** కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్**



జగద్గిరిగుట్ట, (ప్రజాస్ఫూర్తి) : ప్రజా సంక్షేమం కోసం పనిచేసే నాయకులకు ప్రజల ఆశీర్వాదం ఎప్పుడూ ఉంటుందని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ అన్నారు. జగద్గిరిగుట్ట డివిజన్ శివానగర్ లో రూ.65 లక్షలతో నూతనంగా చేపట్టనున్న సీసీ రోడ్డు పనులను ఎమ్మెల్యే కెపి.వివేకానంద్, కార్పొరేటర్ కొలుకుల జగన్ లు పాల్గొని శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ కుత్బుల్లాపూర్ నియోజక వర్గాన్ని గత రెండు పర్యాయాలు కోట్లాది రూపాయల నిధులతో అభివృద్ధి పరచామని, అదే అభివృద్ధిని కొనసాగిస్తూ రానున్న రోజుల్లో కూడా మరింత అభివృద్ధి చేస్తామని అన్నారు. గత పదేళ్ల కాలంలో జరిగిన అభివృద్ధి ప్రజల కళ్ళ ముందే ఉందని, కనుకే మూడవసారి అఖండ మెజారిటీతో గెలిపించారన్నారు. ప్రజల చేత తిరస్కరించబడిన నాయకులు కొందరు తమ వ్యక్తిగత స్వార్థం కోసం, సొంత వ్యాపారాల అభివృద్ధి కోసం, కుటుంబ వ్యాపార అభివృద్ధి కోసం, పార్టీలు మారుతూ నేడు ప్రజల ముందు అసత్య ఆరోపణలు చేస్తూ ప్రేలాపనలు చేస్తున్నారన్నారు. కుత్బుల్లాపూర్ లో గత రెండు పర్యాయాలలో దాదాపు 90% పనులు పూర్తి చేసామని ఇంకా ఏమైనా పనులు మిగిలి ఉంటే ప్రణాళిక బద్ధంగా ప్రాధాన్యత క్రమంలో పనులు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, నాయకులు బాబు గౌడ్, శశిధర్, బ్రహ్మానంద చారి, జయకృష్ణ, మల్లేష్ గౌడ్, పాపిరెడ్డి, అజం, ఆంజనేయులు యాదవ్, కిరణ్, ఖయ్యూం, విఠల్, బండ మహేందర్, శివానగర్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు నాగరాజుగౌడ్, రాజేశం గౌడ్, విటల్, వెంకటేశ్వర రెడ్డి, రవీందర్, రాజు, వినయ్, అజార్, తుకారం, వెంకట్ రెడ్డి, మహిళా నాయకురాలు సరస్వతి, శాంత, లక్ష్మి, ఫరానా బేగం, మస్జిద్ ఏ మహమ్మదీయ అధ్యక్షులు అక్బర్, ముర్తుజా, అలీ, మొయిజ్, బస్తి వాసులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్రం తెచ్చింది విద్యార్థులు, ఉద్యోగులే.!

**- డాక్టర్ పిడమర్తి రవి**



ప్రజాస్ఫూర్తి,ఖమ్మం : తెలంగాణ తెచ్చింది కేవలం విద్యార్థి,ఉద్యోగులు మాత్రమేనని రాష్ట్ర ఫలాలు కేవలం విద్యార్థి ఉద్యమ నాయకులకు చెందాలని ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ డాక్టర్ పిడమర్తి రవి అన్నారు. మంగళవారం శ్రీకాంత్ చారి వర్ధంతి సందర్భంగా సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన తెలంగాణ ఉద్యమకారుల రౌండ్ టేబుల్ సమావేశం లో పిడమర్తి రవి మాట్లాడుతూ "తెలంగాణ రాష్ట్రం కేవలం కల్వకుంట్ల కుటుంబం తెచ్చింది అని రాష్ట్రవ్యాప్తంగా సంబురాలు చేసుకోవడం చాలా విడ్డూరంగా ఉందన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో కల్వకుంట్ల కుటుంబం పాత్ర చాలా చిన్నది అని దాన్ని రాష్ట్ర ప్రజలు అర్థం చేసుకోవాలని లేదని అన్నారు. ప్రజా పాలనలో తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలం కేటాయించాలన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారుల బోర్డు ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు. వేలాదిమంది విద్యార్థులు తమ ప్రాణాలను పన్నంగా పెట్టి రాష్ట్ర సాధన కోసం అలుపెరుగని పోరాటం చేశారని వాళ్ళందర్నీ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల చేసి రాష్ట్ర అధ్యక్షులు గజ్జల కాంతం,జై గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షులు వట్టికూర రామారావు గౌడ్,రజక సంఘం రాష్ట్ర అధ్యక్షులు ముప్పు బిక్షపతి,తెలుగు యూనివర్సిటీ అసిస్టెంట్ ప్రొఫెసర్ గుడిపల్లి రవి, ఓయూ జెఏసి నాయకులు ఎండి రహీం, బద్రి, దర్శనం జాన్, బొమ్మెర స్టాలిన్, కంచర్ల బద్రి,బిఎస్ఎఫ్ రాష్ట్ర కన్వీనర్ బోరెల్లి సురేష్, మాదుగుల శివ,దేవరకొండ నరేష్ జోగు గణేష్ నక్క మహేష్ బైరపోగు సాంబశివుడు వివిధ జిల్లాల నుంచి వచ్చిన ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారులు పాల్గొన్నారు

# ఉపాధ్యాయులు విద్యార్థుల భవిష్యత్తుకి బాటలు వెయ్యాలి

*** రాష్ట్ర విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి రిటైర్డ్**



ప్రజా స్ఫూర్తి,భద్రాద్రి కొత్తగూడెం: ఉపాధ్యాయులు విద్యార్థుల భవిష్యత్తు లక్ష్యాలను సాధించే విధంగా బాటలు వెయ్యాలని రాష్ట్ర విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి రిటైర్డ్ అన్నారు.మంగళవారం అశ్వాపురం మండలం గొందిగూడెం గిరిజన సంక్షేమ బాలుర పాఠశాల, వసతి గృహం,మణుగూరు జడ్పీ హెచ్ఎస్ పాఠశాల, అశోక్ నగర్ ఎంపీపీ పాఠశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీలు భాగంగా ఆయన పాఠశాలల్లో విద్యార్థులకు చేపట్టిన వసతి సదుపాయాలు, స్టోర్రూమ్,మరుగుదొడ్లు,ల్యాబ్లు,వంటశాలలు, స్టోర్ రూమ్ లో నిల్వ ఉంచిన ఆహార పదార్థాల నాణ్యతను తనిఖీ చేశారు. గొందిగూడెం గ్రామంలో గిరిజన ఆశ్రమ పాఠశాల లో మరుగుదొడ్లలో ట్యాప్ లు లీకేజీ ను గుర్తించి రిపేరు చేయించాల్సిందిగా ఆదేశించారు.వంటశాలలో మధ్యాహ్న భోజన పథకం , వసతి గృహంలో విద్యార్థులకు ఒకే చోట వేరువేరు పదార్థాలు వండటం గమనించిన ఆయన ఒకే చోట విద్యార్థులకు వేరువేరు పదార్థాలు వడ్డించడం సరికాదని అందరికీ ఒకే రకమైన భోజనం అందించాలని ఆదేశించారు.విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలన్నారు. వంటశాలలో యంత్ర పరికరాలు పనిచేయకపోవడం, కట్టెల పొయ్యి మీద వండటం ఆయన గుర్తించి వెంటనే వంట పరికరాలని రిపేరు చేయించాల్సిందిగా ఆదేశించారు. మణుగూరు జడ్పీ హెచ్ఎస్ హైస్కూల్లో వంటశాల , తరగతి గదులను పరిశీలించి ఉపాధ్యాయులు విద్యార్థులకు ఏ విధంగా బోధిస్తున్నారు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన ఎనిమిదో తరగతి తెలుగు మీడియం గదిలో విద్యార్థులతో ముచ్చటించారు. కొంతమంది విద్యార్థులు కలెక్టర్, ఇంజనీర్ మరియు డాక్టర్ అవుతామనిఅన్నారు. ఇంజనీర్ డాక్టర్ చదవాలంటే తెలుగు మీడియం ఎందుకు ఎంచుకున్నారు అని ఆయన విద్యార్థులను అడిగారు. ఉన్నత చదువులు చదవాలంటే ఇంగ్లీష్ మీడియం , ఇంగ్లీష్ లో పట్టు సాధించాలని విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు అవసరమైన అవగాహన కల్పించి వారి లక్ష్య సాధనకు బాటలు వేయాలన్నారు. అనంతరం ఉపాధ్యాయులతో మీటింగ్ నిర్వహించి పాఠశాలలో బైలింగ్ వెల్ విధానం, పాఠశాలల్లో సెమిస్టర్ పరీక్ష విధానం , విద్యార్థుల్లో చదవడం , వ్రాయడంలో నైపుణ్యం సాధించుటకు తీసుకోవలసిన చర్యలపై అభిప్రాయాలు సేకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల కాలంలో రాష్ట్రంలో వివిధ పాఠశాలల్లో ఫుడ్ పాయిజనింగ్ జరిగి విద్యార్థులు అనారోగ్యం పాలు అవ్వడాన్ని తెలంగాణ విద్యా కమిషన్ సీరియస్ గా తీసుకుందన్నారు. ఈ తనిఖీలలో డిడి ట్రైబల్ వెల్ఫేర్ మణెమ్మ, విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర చారి, ఎస్సీ వెల్ఫేర్ అధికారి దాసరి అనసూయ, బీసీ వెల్ఫేర్ అధికారి ఇందిరా, మహిళా శిశు సంక్షేమ అధికారి లెనినా, కేబీవీపీ అధికారిని అన్నామలై , ఎంఈఓ స్వర్ణ జ్యోతి, హెడ్మాస్టర్ జి.నాగశ్రీ, ఉపాధ్యాయులు ,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# జూలూరుపాడు మండలంలో మంత్రి పొంగులేటి విస్తృత పర్యటన



ప్రజా స్ఫూర్తి,భద్రాద్రి కొత్తగూడెం: జూలూరుపాడు మండల పరిధిలో రూ.3.60 కోట్ల అభివృద్ధి పనులకు స్థానిక ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్ తో కలిసి రాష్ట్ర రెవిన్యూ,గృహనిర్మాణ,సమాచారశాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ లు శంకుస్థాపనలు చేశారు. అనంతరం జూలూరుపాడు మండలం పడమట నర్సాపురంలోని గిరిజన సంక్షేమ బాలికల వసతి గృహాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిహాస్టల్ లో భోజనం, వసతి ప్రాంతాన్ని పరిశీలించి పలు సూచనలు చేశారు.

# అభివృద్ధి దిశగా ప్రభుత్వ నిర్ణయాలు ఉన్నప్పుడే ప్రజా పాలన సాధించవచ్చు

**కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్**



కుత్బుల్లాపూర్, (ప్రజాస్ఫూర్తి) : ప్రభుత్వమేదైనా ప్రజా సంక్షేమం, అభివృద్ధి దిశగా ప్రభుత్వ నిర్ణయాలు ఉన్నప్పుడే ప్రజా పాలన సాధించవచ్చని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ అన్నారు. ప్రజాపాలన విజయోత్సవ కార్యక్రమంలో భాగంగా మంగళవారం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి ప్రగతి నగర్ లో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా పాల్గొని మున్సిపల్ కార్మికులకు పిపిఈ కిట్లను అందజేసి పారిశుధ్య నిర్వహణలో ఉత్తమ సేవలు అందించిన కార్మికులను సన్మానించారు. అనంతరం స్వానిధి స్వయం సహాయక బృందానికి రుణంగా మంజూరు చేసిన 2 కోట్ల 37 లక్షల 70 వేల రూపాయల చెక్కును ఎమ్మెల్యే అందజేశారు. అనంతరం అక్కడే ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ ఎండి. సాబీర్ అలీ, కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు, సీనియర్ నాయకులు, నాయకులు, మహిళా నాయకులు, యువ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# నూతనంగా ఎంపికైన కానిస్టేబుల్ తమ విధులను క్రమశిక్షణతో నిర్వహించాలి

ప్రజాస్ఫూర్తి, నాగారం: ఇటీవల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన పోలీస్ కానిస్టేబుల్ పోటీ పరీక్షల్లో ఎంపికై 8 నెలలు శిక్షణ పూర్తి చేసుకొని తమ విధులకు హాజరవుతున్న సూర్యాపేట జిల్లా నాగారం మండల సర్కిల్ పరిధిలో ఉన్న తిరుమలగిరి అర్వపల్లి నాగారం మండల పోలీస్ స్టేషన్ కు నూతనంగా విచ్చేసిన కానిస్టేబుల్ లకు సర్కిల్ సీఐ రఘువీర్ రెడ్డి వారి యొక్క డ్యూటీ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ కానిస్టేబుల్ తమ విధులను క్రమశిక్షణతో నిర్వహించాలని పోలీస్ డిపార్ట్మెంట్ , నాగారం సర్కిల్ మంచి పేరు తేవాలని సూచించారు.

# అవినీతి వ్యతిరేక వారోత్సవాల పోస్టర్ ఆవిష్కరణ



ప్రజా స్ఫూర్తి,భద్రాద్రి కొత్తగూడెం: ఈ నెల 9న అంతర్జాతీయ అవినీతి నిరోధక దినోత్సవం సందర్భంగా శనివారం నుంచి వారం రోజుల పాటు రాష్ట్ర వ్యాప్తంగా అవినీతి వ్యతిరేక వారోత్సవాలను నిర్వహిస్తున్న నేపథ్యంలో అవినీతి నిరోధక శాఖకు సంబంధించిన వాల్ పోస్టర్ను జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ మంగళవారం ఆయన ఛాంబర్ లో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ వై. రమేష్,ఇన్స్పెక్టర్ ఎన్. శేఖర్ ,సిబ్బంది పాల్గొన్నారు.

# పాలేరుకు తీపి కబురు...!

* జే ఎన్ టీ యూ నూతన భవన నిర్మాణానికి రూ. 108 కోట్ల నిధులు విడుదల



ప్రజాస్ఫూర్తి,ఖమ్మం : పాలేరు ప్రజలకు తెలంగాణ రెవెన్యూ , గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మరో తీపి కబురును అందించారు. ఆయన చొరవతో ఖమ్మం రూరల్ మండలం మద్దులపల్లి గ్రామంలో జే ఎన్ టీ యూ నూతన భవన నిర్మాణానికి రూ. 108 కోట్ల 60 లక్షల నిధుల విడుదల చేస్తూ తెలంగాణ ప్రిన్సిపల్ సెక్రటరీ బి.వెంకటేశం మూడు రోజుల రోజుల క్రితం ఉత్తర్వులు జారీ చేశారు. పాలేరు ఎమ్మెల్యేగా పొంగులేటి గెలిచి మంత్రి అయ్యి ఏడాది తిరగక ముందే ఈ జీవో వెలువడటం విశేషం. తొలి ఏడాదిలోనే నియోజకవర్గానికి కావాల్సిన అన్ని వసతులను సమకూరుస్తూ రావడంతో పాటు విద్య, వైద్యం, వ్యవసాయం, పర్యాటకం తదితర రంగాల్లో అన్ని నియోజకవర్గాల్లో కెల్లా పాలేరు నియోజక వర్గాన్ని అగ్రగామిగా నిలుపుతూ వస్తున్నారు. ఇదే తరుణంలో గత ప్రభుత్వంలో ఏళ్లుగా కలగా ఉన్న ఇంజనీరింగ్ విద్యార్థుల కలను సాకారం చేస్తూ నూతన భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయించడం పట్ల పాలేరు ప్రజలంతా హర్షం వ్యక్తం చేస్తున్నారు

# డబ్బులు వసూలు చేసి మోసం చేసిన వ్యక్తి రిమాండ్



ప్రజాస్ఫూర్తి, ముస్తాబాద్: విదేశానికి పంపిస్తానని, లోన్లు ఇప్పిస్తానని డబ్బులు వసూలు చేసి, మోసానికి పాల్పడ్డ వ్యక్తిని ముస్తాబాద్ పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్కు తరలించారు. మంగళవారం ముస్తాబాద్ పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అరెస్ట్ వివరాలను ముస్తాబాద్ ఎస్ఐ సి హెచ్.గణేష్ వెల్లడించారు. డబ్బులు వసూలు చేసి మోసానికి పాల్పడ్డ వేములవాడ మండలం నెమలిగుండుపల్లికి చెందిన చంద్రగిరి రాహుల్ అనే వ్యక్తిని అరెస్ట్ చేసినట్లు తెలిపారు. రాహుల్ కొన్ని నెలల క్రితం బహ్రెయిన్ దేశంకు వెళ్లి వచ్చాడని, జల్సాలకు అలవాటు పడ్డ రాహుల్ ముస్తాబాద్, పోతుగల్‌కు చెందిన 10 మంది నుంచి, వేములవాడకు చెందిన మరో 10 మంది వద్ద నుంచి బహ్రెయిన్ దేశం పంపిస్తానని, ఇండ్లపై లోన్, షాపులపై లోన్లు బ్యాంక్ నుంచి అధిక మొత్తంలో ఇప్పిస్తానని డబ్బులు వసూలు చేశాడని, తీసుకున్న డబ్బులు ఇవ్వకపోవడం, లోన్లు ఇప్పించకపోవడంతో బాధితుల ఫిర్యాదు మేరకు రాహుల్‌పై కేసు నమోదు చేసుకొని పట్టుకొని అరెస్ట్ చేసి, రిమాండ్‌కు పంపినట్లు తెలిపారు. ఎవరైనా విదేశాలు పంపిస్తామని, లేక లోన్లు ఇప్పిస్తామని డబ్బులు ఇవ్వాలని డిమాండ్ చేస్తే నమ్మి మోసపోవద్దని సూచించారు.

# ఘనంగా అంతర్జాతీయ దివ్యాంగ దినోత్సవం




ప్రజా స్ఫూర్తి, భద్రాద్రి కొత్తగూడెం: అంతర్జాతీయ దివ్యాంగ దినోత్సవం సందర్భంగా జిల్లా న్యాయ సేవా సాధికారిక సంస్థ, తెలంగాణ విభిన్న ప్రతిభావంతుల సంఘం(టి వి పి ఎస్) సంయుక్తంగా మంగళవారం కొత్తగూడెం బస్టాండ్ సెంటర్లోని టీవీపీఎస్ కార్యాలయం లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం బార్ అధ్యక్షులు లక్కినేని సత్యనారాయణ, న్యాయవాదులు మెండు రాజమల్లు, దేవేందర్ లు పాల్గొని దివ్యాంగులకు చట్టంలో ఉన్న అవకాశాలపై అవగాహన కల్పించారు. అనంతరం సిపిఐ జిల్లా ప్రధాన కార్యదర్శి సాబీర్ పాషా మాట్లాడుతూ దివ్యాంగులకు ప్రభుత్వం నుంచి రావలసిన ప్రతి పథకం రిజర్వేషన్ ప్రకారం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు తో మాట్లాడి అందేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం కేకు కట్ చేసి అతిధులు దివ్యాంగులకు పంపిణీ చేశారు. అనంతరం ప్రగతి మైదానంలో టీవీపీఎస్ సభ్యులు మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో టీవీపీఎస్ రాష్ట్ర అధ్యక్షులు సతీష్ గుండపనేని టివిపిఎస్ ప్రధాన కార్యదర్శి మేడి ప్రవీణ్ కుమార్, కాటి నాగేశ్వరరావు, ఖాదర్ బాబా, ఎస్.కె కాసిం, శైలజ, చాంద్ పాషా, రమణయ్య, నయీమ్ రమేష్, గోపి, సాజిద్, తదితరులు పాల్గొన్నారు.

# ఫోర్జరీ సంతకాలతో కార్మికులను మోసం చేసిన ఐఎన్టియుసి

* అక్రమ సభ్యత్వం రికవరీని నిలిపివేయండి
* వర్కర్స్ యూనియన్ కేంద్ర కార్యదర్శి వంగా వెంకట్




ప్రజా స్ఫూర్తి,భద్రాద్రి కొత్తగూడెం: ఫోర్జరీ సంతకాలతో సభ్యత్వ అంగీకార పత్రాలు సమర్పించి ఐఎన్టియుసి సంఘం ఆర్థిక దోపిడిని ప్రారంభించిందని, దీనిపై సింగరేణి యాజమాన్యం స్పందించి తక్షణమే రికవరీకి నిలుపుదల చేసి కార్మికులకు న్యాయం చేయాలనీ సింగరేణి గుర్తింపు సంఘం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) కేంద్ర కమిటీ కార్యదర్శి వంగా వెంకట్ యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. యూనియన్ కార్యాలయం శేషగిరిభవన్ లో మంగళవారం వారు మాట్లాడుతూ గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాలకు కార్మికుడి అనుమతితో ఆథరైజేషన్ లెటర్ ద్వారా ప్రతినెలా వేతనంనుంచి రికవరీ చేసి సంఘాల ఖాతాలో జమచేయాల్సి ఉంటుందని, ఇందుకు విరుద్ధంగా ఐఎన్టియుసి సంఘం అక్రమాలకు పాల్పడిందని ఆరోపించారు. ముద్రించిన ఆథరైజెషన్ లేటర్లలు యాజమాన్యానికి సమర్పిస్తే సింగరేణి యాజమాన్యం ముద్ర, పర్సనల్ జనరల్ మేనేజర్ సంతకంచేసిన అనంతరం యూనియన్లకు అందించిన తర్వాత కార్మికనుంచి సంతకం తీసుకొని యాజమాన్యానికి సమర్పించాల్సి ఉంటుందని, ఆ లేఖల ద్వారా నెలకు ఆ కార్మికుల నుంచి రూ.యాభై చొప్పున రికవరీ చేసి గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల ఖాతాల్లో జమచేయాల్సి ఉంటుందన్నారు. సమావేశంలో కేంద్ర కమిటీ ఆర్గనైజింగ్ కార్యదర్శి జి వీరాస్వామి, కొత్తగూడెం, కార్పొరేట్ బ్రాంచిల కార్యదర్శులు వట్టికొండ మల్లికార్జున్ రావు, రమణమూర్తి, నాయకులూ కె రాములు, సందెబోయిన శ్రీనివాస్, గోపి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# బస్తీ దావఖానాలా పరిస్థితి మరి అధ్వానంగా మారాయి

* కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు



శేరిలింగంపల్లి, (ప్రజాస్ఫూర్తి) : బస్తీ దావఖానాలా పరిస్థితి మరి అధ్వానంగా మారాయని వివేకానంద నగర్ డివిజన్ కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు అన్నారు. వివేకానంద నగర్ డివిజన్ లోని వెంకటేశ్వర్ నగర్ , బాగ్ అమీర్ లోని బస్తీ దవఖానాల్లో మంగళవారం కార్పొరేటర్ ఆకస్మిక తనిఖీలు చేశారు. అనంతరం పేషంట్లని అడిగి వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ కూకట్ పల్లి శాసనసభ్యులు మాధవరం కృష్ణారావు ఆదేశానుసారం డివిజన్లోని పలు ప్రాంతాలలో బస్తీ దవాఖానా లలో స్థానిక నాయకులతో కలిసి ఆకస్మిక తనిఖీలు చేసినట్లు తెలిపారు. గత పది నెలల నుండి హాస్పటల్లో మెడిసిన్స్ స్టాక్ లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులకు గురి అవుతున్నారన్నారు. బిపి, షుగర్, దగ్గు, జలుబు, జ్వరం ఇలాంటి కామన్ మెడిసిన్స్ కూడా ప్రభుత్వం ఇవ్వలేక పోతుందన్నారు. హస్పిటల్ లోని డాక్టర్స్ కి స్టాఫ్ కి సరిగ్గా జీతాలు అందించలేకపోవడం, గర్భిణీ మహిళలకు న్యూట్రిషన్ కిట్లు ఇవ్వకపోవడం కాంగ్రెస్ ప్రభుత్వం చేతకానితనం అన్నారు. కెసిఆర్ పేద ప్రజలకు మంచి ఉద్దేశంతో ఎలాంటి కష్టం కలగకుండా ఉండాలని బస్తీ దవఖానాలు ఓపెన్ చేశారని , బి ఆర్ ఎస్ ప్రభుత్వం ఉన్నంతవరకు పేద ప్రజలకు గర్భిణీ స్త్రీలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వారందరికీ సమయానికి మందులు , న్యూట్రిషన్ కిట్లు అందజేశారన్నారు. ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజలను నిర్లక్ష్యం చేస్తూ బస్తీ దవఖానాలను మూసివేసే పరిస్థితికి తీసుకొస్తుందన్నారు. పేద ప్రజలను ఇబ్బంది పెడుతూ విజయోత్సవ సభలు జరుపుకుంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆంజనేయులు, జగదీష్ గౌడ్, బాబు, యాదగిరి,ఎర్ర లక్ష్మయ్య, సోమయ్య, రమేష్ రావు, సత్యనారాయణ, కొండలరావు, విద్యాసాగర్, శ్రీనివాస్, ప్రవీణ్, కిరణ్, మాధవి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగుల పట్ల స్నేహభావంతో మెలగాలి

: ఎంపీడీవో మారయ్య



ప్రజాస్ఫూర్తి, నాగారం:సమాజంలో ప్రతి ఒక్కరు దివ్యాంగుల పట్ల స్నేహభావంతో మెలగాలని ఎంపీడీవో మారయ్య అన్నారు. మంగళవారం దివ్యాంగుల దినోత్సవం ను పురస్కరించుకొని ర్యాలీ నిర్వహించి నాగారం మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సమాజంలో దివ్యాంగులపై చులకన భావాన్ని విడనాడాలని వారికి తోడుగా ఉంటూ ప్రేమతో వారి అభివృద్ధికి తోడ్పడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ వాసం ప్రభాకర్ , కాంప్లెక్స్ హెచ్ఎం జ్ఞానేశ్వర చారి, ఎల్ ఎఫ్ ఎల్ హెచ్ఎం రాందాస్ నాయక్, ప్రధానోపాధ్యాయురాలు ఉమామహేశ్వరి, టీచర్స్ మీనా,చంద్రశేఖర్ , భాస్కర్ , రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పాలనలో బస్తి దవాఖానాలను సుస్తి చేసింది

* డివిజన్ సీనియర్ నాయకులు ఎర్రబెల్లి సతీష్ రావు



శేరిలింగంపల్లి, (ప్రజాస్ఫూర్తి) : కాంగ్రెస్ పాలనలో బస్తి దవాఖానాలను సుస్తి చేసిందని ఆల్విన్ కాలనీ డివిజన్ సీనియర్ నాయకులు ఎర్రబెల్లి సతీష్ రావు అన్నారు. కూకట్ పల్లి శాసనసభ్యులు మాధవరం కృష్ణా రావు ఆదేశాల మేరకు ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఎల్లమ్మబండలోని బస్తీ దవఖానాను ఆయన ఆకస్మికంగా తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా సతీష్ రావు మాట్లాడుతూ ఫార్మసిస్ట్ ప్రియాంక అక్టోబర్ 2న రిజైన్ చేసి వెళ్తే, ఇప్పటివరకు కూడా ఆఫీస్ లో ఎవరిని అపాయింట్ కూడా చేయని పరిస్థితి ఉందన్నారు. జన్మభూమి కాలనీలో తరుణ్ అనే వ్యక్తి కి కుక్క కరవడంతో అక్కడికి వచ్చాడు, దానికి సంబంధించిన ఇంజక్షన్లు లేవన్నారు. చలి వాతావరణం లో జ్వరాలు, జలుబు, ఇతరత్ర రోగులకు సంబంధించిన టాబ్లెట్స్ అందుబాటులో లేని, అసలు హాస్పిటల్ లో ఇండెంట్ రాసి మెడిసిన్స్ తెప్పియడానికి కూడా సంబంధిత సిస్టర్స్ లేకపోవడం దురదృష్టకరమని అన్నారు. ఏ ఒక్క రోగులకు దవాఖానాలో కనీస వసతులు లేవు దవాఖానలో బిపి,షుగర్ టాబ్లెట్స్ లేక ప్రజలు అవస్థలు పడుతున్నారన్నారు. ప్రజలు ఇబ్బందులు పడే విధంగా ప్రభుత్వం వ్యవహరిస్తుందన్నారు. కేసీఆర్ ప్రభుత్వంలో పేద ప్రజలకు దృష్టిలో ఉంచుకుని బస్తీ దవాఖానలు ఏర్పాటు చేసారన్నారు. నేటికీ ప్రభుత్వం ఏర్పడి ప్రజలకు చేసింది ఏమి లేదన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# వికలాంగులకు ట్రై సైకిల్స్ పంపిణీ

శేరిలింగంపల్లి, ప్రజాస్ఫూర్తి :అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవం సందర్భంగా



హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని హెచ్ఎంటి హిల్స్ కాలనీలో గల కమ్యూనిటీ హాల్ లో మంగళవారం ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి శేరిలింగంపల్లి శాసనసభ్యులు అరికెపూడి గాంధీ, కార్పొరేటర్లు వెంకటేష్ గౌడ్, నార్నే శ్రీనివాస్, మాధవరం రోజా దేవి రంగారావు లు పాల్గొని కేక్ కట్ చేసి అనంతరం 21 మంది వికలాంగులకు ట్రై సైకిల్స్, ఒక గ్రూప్ కి ఐదు లక్షల రుణాన్ని అందించారు.

# అంగవైకల్యం లక్ష్యసాధనకు అడ్డు కాదు

: ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య



రాజాపేట, (ప్రజాస్ఫూర్తి) : వైకల్యం అనేది అడ్డు కాదని దివ్యాంగులను కూడా సాధారణ పిల్లలేనని ప్రభుత్వ విప్ ఆలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు. మంగళవారం రాజాపేట లోని భవిత సెంటర్ లో ప్రపంచ దివ్యాంగుల దినోత్సవ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరై సెంటర్లో నిర్వహించిన ఆటల పోటీలో గెలుపొందిన దివ్యాంగ విద్యార్థులకు జిల్లా సహకార బ్యాంకు చైర్మన్ కుంభం శ్రీనివాసరెడ్డి, మదర్ డైరీ చైర్మన్ గుడిపాటి మధుసూదన్ రెడ్డి లతో కలిసి బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి చందా రమేష్ మాట్లాడుతూ వైకల్యం అనేది అడ్డు కాదు ప్రతి ఒక్కరిలోనూ ప్రతిభ ఉంటాయని పేర్కొన్నారు. రాజపేట ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సట్టు జయంత మాట్లాడుతూ పేరెంట్స్ నిరత్సాహ పడవద్దని మానసిక ధైర్యం అందజేశారు. ప్రతి ఒక్కరిలో చదువుకొనుటకు నైపుణ్యాలు ఉంటాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భవిత సెంటర్ నిర్వాహకురాలు ఐఆర్పి సంధ్యారాణి, మండల ఎంఆర్సి సిబ్బంది, రాజాపేట ప్రైమరీ స్కూలు ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి భోజనాన్ని గౌటే ఫౌండేషన్ చైర్మన్ గౌటే లక్ష్మణ్ అందజేసి పిల్లలకి స్వయంగా భోజనాన్ని వడ్డించారు. ఈ సందర్భంగా కృతజ్ఞతలు చెబుతూ గౌటే లక్ష్మన్ ను చేనేత శాలువాతో సత్కరించారు. కార్యక్రమం విజయ వంతం పట్ల సంధ్యారాణి కృతజ్ఞతలు చెప్పారు.

# ఘనంగా ప్రపంచ వికలాంగుల దినోత్సవం

జగద్గిరిగుట్ట, (ప్రజాస్ఫూర్తి) : ప్రపంచ వికలాంగుల దినోత్సవం సందర్భంగా మంగళవారం జగదిరిగుట్ట డివిజన్ పరిధి మగ్దుమ్ నగర్ లో అశోక చక్ర వికలాంగుల సంక్షేమ సంఘం లో ఘనంగా నిర్వహించారు. హెల్పింగ్ హార్డ్ సొసైటీ అధ్యక్షులు విజయ్ కుమార్ ఆధ్వర్యంలో ఎంఐఎం రంగారెడ్డినగర్ డివిజన్ అధ్యక్షులు మహమ్మద్ మతిన్ సహకారంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో దివ్యాంగులైన ముగ్గురికి వీల్ చైర్లు అందజేశారు. అనంతరం ప్రతి యేటా దివ్యంగుల ఉత్సవాన్ని జరుపుతున్న హెల్పింగ్ హార్డ్ సొసైటీ విజయ్ కుమార్ కి అశోక చక్ర దివ్యాంగుల సంఘం తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అశోక చక్ర ఆధక్షులు ఏసుబాబు, మదర్ తెరిసా ఫౌండేషన్ అధ్యక్షులు శ్రావణ్ కుమార్, బాబురావు, అరుణ్ కుమార్, శంకర్, శ్రీనివాస్ రెడ్డి, వర ప్రసాద్, గోపాల్, విజయ, రమా, రేఖ, లలిత తదితరులు పాల్గొన్నారు.





# చలికాలం చన్నీటి స్నానం చాలా డేంజర్? ఇలా చేస్తే మేలు

చాలా మంది తమకున్న హడావిడిలో మారుతున్న కాలానికి అనుగుణంగా అందరి జీవితాలు మారుతున్నాయి. చలికాలంలో చాలా మంది చల్లని నీటితో స్నానం చేస్తుంటారు. ఇది గుండెపోటుకు కారణమవుతుందని ఆరోగ్య నిపుణులు హెచ్చరిస్తున్నారు.

స్నానం చేసేటప్పుడు చల్లని నీళ్లను ఒక్కసారిగా తలమీద పోసుకున్నప్పుడు ఒక్కసారిగా రక్తప్రసరణ సంకోచానికి గురవుతుంది. దీనివల్ల రక్త ప్రసరణలో తీవ్ర అంతరాయం ఏర్పడి గుండె పోటు వచ్చే అవకాశం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

ఇలా అంతరాయం ఏర్పడినప్పు గుండెపోటు సంభవించే అవకాశం ఉందని వెల్లడించారు. దీని నుంచి తప్పించుకోవడానికి కొన్ని మార్గాలను సూచిస్తున్నారు.

ఈ ముప్పు నుంచి తప్పించుకోవడానికి, పరిష్కార మార్గంగా చల్లటి నీటితో కాకుండా తలపైన, కాళ్లపైన మెడ, వీపు మీద ముందుగా నీళ్లు పోసుకోవాలంటా.. ఆ తర్వాత తలపై పోసుకోవాలని సూచిస్తున్నారు. సాధారణంగా చలికాలంలో వేడి నీళ్లతో లేదా గోరు వెచ్చని నీటితో స్నానం చేయాలని నిపుణులు సూచిస్తున్నారు



# చలికాలంలో కొబ్బరి నీళ్లతో లాభాలు ఇవే..

చలికాలంలో ముల్లంగి తినడం వల్ల శరీరానికి కావాల్సిన ఎన్నో పోషకాలు అందుతుంటాయి. వీటిలో విటమిన్లు ఇ, ఏ, సి, బి6, కెలతో పాటు యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. వీటితో పాటు పొటాషియం, మాంగనీస్, కాల్షియం, ఐరన్ కూడా ఉండి శరీరానికి కావాల్సిన శక్తి లభిస్తుంది.


ఏసీడీటీ, ఉబకాయం సమస్యలకు ఇది చాలా మేలు చేస్తుంది. గ్యాస్టిక్ సమస్యలు వికారం లాంటి సమస్యలు దూరం చేస్తుంది.

ముల్లంగిలో పోలిక్ యాసిడ్ ఉంటుంది. ఇది రక్తంలో ఆక్సిజన్ సరఫరాను పెంచడమే కాకుండా గుండె సరిగ్గా పనిచేసేందుకు సహాయపడుతుంది.

ముల్లంగి రసంలో విటమిన్ సి, ఫాస్పరస్ ఉంటాయి. దీంతో చర్మంలో కాంతి వస్తుంది. పొడి చర్మం, మెటిమలు కూడా తొలిగిపోతాయి.

ముఖ్యంగా చలికాలంలో వచ్చే కఫం, దగ్గు లాంటివి తగ్గడంలో చాలా బాగా పనిచేస్తుంది. ముల్లంగిని తినడం వల్ల జీర్ణ వ్యవస్థ సక్రమంగా పని చేస్తుంది. రక్తపోటును అదుపులో ఉంచుతుంది.

మొత్తం మీద ముల్లంగి అనేక పోషకాల సమాహారం దీన్ని తినడం వల్ల అనేక ప్రయోజనాలు కలుగుతాయి.




# ముల్లంగితో ఎన్ని లాభాలో..

చలికాలంలో ముల్లంగి తినడం వల్ల శరీరానికి కావాల్సిన ఎన్నో పోషకాలు అందుతుంటాయి. వీటిలో విటమిన్లు ఇ, ఏ, సి, బి6, కెలతో పాటు యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. వీటితో పాటు పొటాషియం, మాంగనీస్, కాల్షియం, ఐరన్ కూడా ఉండి శరీరానికి కావాల్సిన శక్తి లభిస్తుంది.

ఏసీడీటీ, ఉబకాయం సమస్యలకు ఇది చాలా మేలు చేస్తుంది. గ్యాస్టిక్ సమస్యలు వికారం లాంటి సమస్యలు దూరం చేస్తుంది. ముల్లంగిలో పోలిక్ యాసిడ్ ఉంటుంది. ఇది రక్తంలో ఆక్సిజన్ సరఫరాను పెంచడమే కాకుండా గుండె సరిగ్గా పనిచేసేందుకు సహాయపడుతుంది. ముల్లంగి రసంలో విటమిన్ సి, ఫాస్పరస్ ఉంటాయి. దీంతో చర్మంలో కాంతి వస్తుంది. పొడి చర్మం, మెటిమలు కూడా తొలిగిపోతాయి. ముఖ్యంగా చలికాలంలో వచ్చే కఫం, దగ్గు లాంటివి తగ్గడంలో చాలా బాగా పనిచేస్తుంది. ముల్లంగిని తినడం వల్ల జీర్ణ వ్యవస్థ సక్రమంగా పని చేస్తుంది. రక్తపోటును అదుపులో ఉంచుతుంది. మొత్తం మీద ముల్లంగి అనేక పోషకాల సమాహారం దీన్ని తినడం వల్ల అనేక ప్రయోజనాలు కలుగుతాయి.

# లాభాల్లో స్టాక్ మార్కెట్లు..

## రెండుశాతంపైగా పెరిగిన పీఎస్‌యూ బ్యాంక్ షేర్లు..



**ముంబై:** భారతీయ స్టాక్ మార్కెట్లు లాభాల్లో ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్లలో సానుకూల పవనాలతో పాటు మీడియా, పీఎస్‌యూ బ్యాంక్, బ్లూ చిప్ స్టాక్స్ కొనుగోళ్ల మద్దతుతో లాభాల్లోకి దూసుకెళ్లాయి. క్రితం సెషన్‌తో పోలిస్తే సెన్సెక్స్ పాయింట్ల వద్ద 80,529.20 లాభాల్లో మొదలైంది. ఇంట్రాడేలో 80,244.78 పాయింట్ల కనిష్ఠాన్ని తాకిన సెన్సెక్స్.. గరిష్ఠంగా 80,949.10 వరకు పెరిగింది. చివరకు 597.67 పాయింట్ల లాభంతో 80,845.75 వద్ద ముగిసింది. నిఫ్టీ 181.10 పాయింట్లు పెరిగి.. 24,457.15 వద్ద స్థిరపడింది. ట్రేడింగ్‌లో దాదాపు 2,647 షేర్లు పురోగమించగా.. 1,190 షేర్లు పతనమయ్యాయి. నిఫ్టీలో అదానీ పోర్ట్స్, ఎన్‌టీపీసీ, అదానీ ఎంటర్‌ప్రైజెస్, యాక్సిస్ బ్యాంక్, ఎస్‌బీఐ టాప్ గెయినర్స్ నిలిచాయి. భారతీ ఎయిర్‌టెల్, ఐటీసీ, హీరో మోటోకార్ప్, హెచ్‌డీఎఫ్‌సీ లైఫ్, సన్ ఫార్మా నష్టపోయాయి. సెక్టార్లలో ఎఫ్‌ఎంసీజీ మినహా, మీడియా, పీఎస్‌యూ బ్యాంక్ సూచీలు ఒక్కొక్కటి రెండు శాతానికిపైగా పెరిగాయి. బీఎస్‌ఈ మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్ సూచీలు ఒక్కో శాతం చొప్పున వృద్ధిని నమోదు చేశాయి.

# ఇంకా ప్రజల వద్దే రూ.6,839 కోట్ల విలువైన రూ.2వేల నోట్లు : ఆర్బీఐ




**న్యూఢిల్లీ:** ఇంకా రూ.6,839 కోట్ల విలువైన రూ.2000 నోట్లు చలామణిలో ఉన్నాయని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తాజాగా ప్రకటించింది. 2023 మే 19న రూ.2000 నోట్లను చలామణి నుంచి ఉపసంహరిస్తున్నట్లు ఆర్బీఐ ప్రకటించింది. నాటి నుంచి నవంబర్‌లో వ్యాపారం ముగిసే సమయానికి చలామణి నుంచి దాదాపు 98.08 శాతం మేర రూ.2వేల నోట్లు తిరిగి బ్యాంకింగ్ వ్యవస్థలోకి వచ్చాయని తెలిపింది. ప్రస్తుతం రూ.6,839 కోట్ల విలువైన రూ.2వేల నోట్లు ప్రజల వద్ద ఉన్నాయని, అవి రావాల్సి ఉందని స్పష్టం చేసింది.

కాగా, 2023 మే 19న చలామణి నుంచి రూ.2,000 నోట్లను ఉపసంహరించుకుంటున్నట్టు ఆర్బీఐ ప్రకటించిన విషయం తెలిసిందే. నాడు చలామణిలో ఉన్న ఈ నోట్ల విలువ రూ.3.56 లక్షల కోట్లు. ఇదిలావుంటే నిరుడు అక్టోబర్ 7దాకా దేశంలోని అన్ని బ్యాంక్ శాఖల్లో రూ.2,000 నోట్ల మార్పిడి జరిగింది. ఆ తర్వాత నుంచి హైదరాబాద్‌తోపాటు దేశవ్యాప్తంగా ఉన్న 19 ఆర్బీఐ కార్యాలయాల్లో మాత్రమే ఈ మార్పిడికి వీలుంది.

అహ్మదాబాద్, బెంగళూరు, బేలాపూర్, భోపాల్, భువనేశ్వర్, చండీగఢ్, చెన్నై, గౌహతి, హైదరాబాద్, జైపూర్, జమ్మూ, కాన్పూర్, కోల్‌కతా, లక్నో, ముంబై, నాగ్‌పూర్, న్యూఢిల్లీ, పాట్నా, తిరువనంతపురంలోని ఆర్బీఐ శాఖల్లో రూ.2వేల నోట్లు మార్చుకోవచ్చు. కాగా, కేంద్ర ప్రభుత్వం నవంబర్ 2016లో రూ. 2000 నోట్లను ప్రవేశపెట్టిన విషయం తెలిసిందే. అప్పుడు చలమాణిలో ఉన్న రూ. 1,000, రూ.500 నోట్లను రద్దు చేసి రూ.2వేల నోట్లను చలామణిలోకి తెచ్చింది.

# రెడీమేడ్ దుస్తులపై జీఎస్టీ మోత..

## పెరగనున్న ధరలు



**న్యూఢిల్లీ:** పెళ్లిళ్ల సీజన్‌లో కేంద్ర ప్రభుత్వం జనాలకు షాక్ ఇవ్వొచ్చు. డిసెంబర్ 21న జీఎస్టీ కౌన్సిల్ సమావేశం ఉంది. బ్రాండెడ్ దుస్తులపై జీఎస్టీ పెంచే అవకాశాలు కనిపిస్తున్నాయి. అటువంటి పరిస్థితిలో మీ వివాహం డిసెంబర్ నెల తర్వాత, మీరు ఇంకా పెళ్లికి బట్టలు కొనుగోలు చేయకపోతే ముందస్తుగా కొనడం మంచిది. ఎందుకంటే మీ జేబుపై మరింత భారం పడనుంది.

ప్రస్తుతం రెడీమేడ్ దుస్తులపై నాలుగు శ్లాబ్‌లలో వేర్వేరు జీఎస్టీ వసూలు చేయనున్నారు. ఇందులో పన్ను 5 నుండి 28 శాతం వరకు ఉంటుందని తెలుస్తోంది. డిసెంబర్ 21న జరిగే సమావేశం తర్వాత మంత్రుల బృందం (జీఓఎం) బ్రాండెడ్ రెడీమేడ్ వస్త్రాలపై పన్ను వసూళ్లను పెంచే అవకాశం ఉంది.

కేంద్ర ప్రభుత్వం జీఎస్టీని 4 శ్లాబులుగా చేసినప్పటికీ, రెడీమేడ్ దుస్తులపై మాత్రం మూడు శ్లాబుల్లో జీఎస్టీ వర్తిస్తుంది. రూ.1,500 వరకు ఉన్న దుస్తులపై 5 శాతం జీఎస్టీ రూ. 1,500-10,000 మధ్య బట్టలపై 18 శాతం జీఎస్టీ, రూ.10,000 కంటే ఎక్కువ ఉన్న దుస్తులపై 28 శాతం జీఎస్టీ విధించనున్నారు.

### రెడీమేడ్ దుస్తులపై ఇంత పన్ను:

ప్రస్తుతం మూడు స్లాబ్‌లలో రెడీమేడ్ దుస్తులపై జీఎస్టీ వర్తిస్తుంది. దీనికి సంబంధించి డిసెంబర్ 21వ తేదీన జరిగే జిఎస్‌టి కౌన్సిల్ సమావేశంలో కీలక నిర్ణయం తీసుకోవచ్చు. జీఎస్టీ కౌన్సిల్ సమావేశంలో మంత్రుల బృందం రెడీమేడ్ దుస్తులపై పన్ను శ్లాబును పెంచే అవకాశం ఉంది. జీఎస్టీ కౌన్సిల్ సమావేశంలో 5 శాతం పన్ను స్లాబ్‌ను తొలగించవచ్చు. ఇలాంటి పరిస్థితుల్లో డిసెంబర్ 21 తర్వాత రెడీమేడ్ దుస్తులపై 18 శాతం, 28 శాతం జీఎస్టీ పన్ను చెల్లించాల్సి ఉంటుంది.

### బ్రాండెడ్ దుస్తులపై 28 శాతం జీఎస్టీ:

ప్రస్తుతం బట్టల ధరలను బట్టి మూడు శ్లాబులుగా ప్రభుత్వం జీఎస్టీని వసూలు చేస్తోంది. అయితే డిసెంబర్ 21న జరగనున్న జీఎస్టీ కౌన్సిల్ సమావేశంలో ప్రభుత్వం బ్రాండెడ్ దుస్తులను 28 శాతం శ్లాబ్‌లో ఉంచవచ్చు. ఆ తర్వాత బ్రాండెడ్ దుస్తులు మునుపటి కంటే ఖరీదైనది కానుంది.

### 148 వస్తువులు ఖరీదైనవి కావచ్చు:

148 వస్తువులపై జీఎస్టీ రేట్లలో మార్పులను మంత్రుల బృందం జీఎస్టీ కౌన్సిల్‌కు ప్రతిపాదించగా, జీఎస్టీ కౌన్సిల్ దీనిపై తుది నిర్ణయం తీసుకోనుంది. మంత్రుల బృందం నివేదికపై డిసెంబర్ 21న జీఎస్టీ కౌన్సిల్ సమావేశం జరగనుంది. కౌన్సిల్‌కు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అధ్యక్షత వహిస్తారు. రాష్ట్రాల ఆర్థిక మంత్రులు కూడా ఇందులో పాల్గొంటారు.



# ఆసీస్ జట్టులో లుకలుకలు..



## ఆస్ట్రేలియా బ్యాటర్లు, బౌలర్లకు మధ్య విభేధాలు..!
## ప్రశ్నించినందుకే జోష్ హేజిల్‌వుడ్‌పై వేటు వేశారా?
## ఆసీస్ జట్టులో ఏదో జరుగుతోందన్న గవాస్కర్

**ఆస్ట్రేలియా క్రికెట్ జట్టులో విబేధాలు తలెత్తాయా? బ్యాటర్లు.. బౌలర్లకు మధ్య ఏదో జరుగుతోందా? జోష్ హేజిల్‌వుడ్‌ను అందుకే రెండో టెస్టుకు తప్పించారా? అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. బ్యాటర్లపై విమర్శలు చేసినందుకే అతడిని గాయం పేరు చెప్పి దూరం పెట్టినట్లు తెలుస్తోంది. ఇదే విషయంపై టీమిండియా క్రికెట్ దిగ్గజం సునీల్ గవాస్కర్ స్పందించాడు. ఆస్ట్రేలియా జట్టులో ఏదో జరుగుతోందని సన్నీ వ్యాఖ్యానించాడు.**

**న్యూఢిల్లీ:** స్వదేశంలో జరిగిన బోర్డర్ గవాస్కర్ ట్రోఫీని గత రెండు పర్యాయాలు 1-2తో కోల్పోయిన ఆస్ట్రేలియా ఈసారి ఎలాగైనా గెలవాలనే పట్టుదలతో బరిలోకి దిగింది. అయితే పెర్త్ వేదికగా జరిగిన తొలి టెస్టులో మాత్రం బ్యాటర్లు విఫలం కావడంతో చిత్తుగా ఓడిపోయింది. తొలి ఇన్నింగ్స్‌లో భారత్‌ను 150 పరుగులకే ఆలౌట్ చేసినా.. ఆ తర్వాత అనూహ్యంగా 104 పరుగులకే కుప్పకూలింది. ఆ తర్వాత భారత బ్యాటర్లను కట్టడి చేయలేక.. బ్యాటింగ్‌లో పరుగులు చేయలేక 295 రన్స్ తేడాతో ఓడిపోయింది.

పెర్త్ మ్యాచ్ ఫలితంతో ఆస్ట్రేలియా క్రికెట్ జట్టులో విభేదాలు ఏర్పడినట్లు తెలుస్తోంది. ఇందులో ఓటమికి బ్యాటర్లే కారణమనే భావన బౌలర్లలో ఉందని వినిపిస్తోంది. బ్యాటర్లు, బౌలర్ల మధ్య విబేధాలు ఏర్పడ్డాయని వార్తలు వినిపిస్తున్నాయి. తొలి టెస్టు మూడో రోజు ఆట తర్వాత ఆ జట్టు పేసర్ జోష్ హేజిల్‌వుడ్.. బ్యాటర్ల తీరుపై పరోక్షంగా అసంతృప్తి వ్యక్తం చేశాడు. నాలుగో రోజు ఆస్ట్రేలియా ఆట ఎలా ఉండబోతుంది అనే ప్రశ్నకు.. "మీరు ఈ ప్రశ్నను మా బ్యాటర్లను అడగాలి" అని అన్నాడు. దీంతో బౌలర్లు ఎంత ప్రయత్నించినా.. బ్యాటర్ల వైఫల్యంతోనే ఓడిపోయామనే ఉద్దేశంలో అతడు ఈ వ్యాఖ్యలు చేసినట్లు తెలుస్తోంది.


ఇక జోష్ హేజిల్‌వుడ్ వ్యాఖ్యలను బట్టి చూస్తే.. ఆస్ట్రేలియా జట్టు భయపడుతోందని తెలుస్తోందని గవాస్కర్ వ్యాఖ్యానించాడు. "ఆసీస్ జట్టులో ఏదో జరుగుతోంది. కొందరిపై వేటు వేయాల్సిందే అని మాజీలు పట్టుబడుతున్నారు. హేజిల్‌వుడ్ మాటలను బట్టి చూస్తే.. ఆ జట్టు ఐక్యంగా లేదని.. విబేధాలు ఉన్నాయని అర్థమవుతోంది. పింక్ బాల్ టెస్టులో అతడికి మంచి రికార్డు ఉంది. కానీ అతడు బ్యాటర్లను ఉద్దేశించి వ్యాఖ్యలు చేసిన కొన్ని రోజులకే.. పక్కటెముకల నొప్పితో హేజిల్‌వుడ్ రెండో టెస్టుకు దూరమయ్యాడని ప్రకటన చేసింది. ఇందులో ఏదో మిస్టరీ ఉంది. అతడు సిరీస్ మొత్తానికి దూరమైన ఆశ్చర్యపోవాల్సిన అవసరం లేదు" అని సునీల్ గవాస్కర్ వ్యాఖ్యానించాడు.

అయితే ఆస్ట్రేలియా జట్టులోని ఆటగాళ్ల మధ్య విబేధాలు తలెత్తాయనే వార్తలను ఆ జట్టు బ్యాటర్ ట్రావిస్ హెడ్ ఖండించాడు. అవన్నీ అసత్య ప్రచారాలే అని చెప్పుకొచ్చాడు. ఆస్ట్రేలియాలో మ్యాచ్ ఆడితే.. బ్యాటర్లు, బౌలర్లపై భారీ అంచనాలు ఉంటాయి. ఆటగాళ్లంతా వ్యక్తిగతంగా దీన్ని నిరూపించుకోవాలి. స్కోరు బోర్డుపై సరైన పరుగులు ఉంటే.. బాగుంటుందని బ్యాటర్లకు తెలుసు. మా బౌలర్ల సత్తా ఏంటో కూడా మాకు తెలుసు" అని హెడ్ వ్యాఖ్యానించాడు.

# మ్యాచ్ ఫిక్సింగ్ ఆరోపణలు.. ఇద్దరు మాజీ క్రికెటర్లు అరెస్ట్

**దక్షిణాఫ్రికా:** మ్యాచ్ ఫిక్సింగ్ ఆరోపణల్లో ఇద్దరు దక్షిణాఫ్రికా మాజీ క్రికెటర్లు అరెస్టయ్యారు. మాజీ టెస్ట్ క్రికెటర్లు థామీలే సొత్సోలేకిలే, లోన్వాబో సొత్సోబే 2015లో దేశవాళీ టోర్నీలో మ్యాచ్ ఫిక్సింగ్‌కు పాల్పడ్డారని ఆరోపణలున్నాయి. వీరిద్దరిపై ఆరోపణలు రుజువైతే భారీ శిక్షను విధించే అవకాశం ఉన్నట్లు తెలుస్తున్నది. ఫిక్స్ నేపథ్యంలో క్రికెట్ ఆడకుండా నిషేధం విధించిన విషయం తెలిసిందే. మాజీ టెస్ట్ క్రికెటర్లు ఇద్దరినీ గత నెలలో అరెస్టు చేసినట్లు పోలీసులు తెలిపారు. ప్రిటోరియాలోని ప్రత్యేక వాణిజ్య నేరాల కోర్టులో హాజరుపరిచిన తర్వాత దక్షిణాఫ్రికా అవినీతి నిరోధక చట్టం కింద మాజీ ఆటగాళ్లపై ఐదు అభియోగాలు మోపారు.

చట్టంలోని కొన్ని కేసుల్లో 18 సంవత్సరాల వరకు జైలు శిక్ష ఉంటుంది. 20 సంవత్సరాల కిందట దక్షిణాఫ్రికా తరఫున టెస్టులు ఆడిన 44 సంవత్సరాల థామీ 2016లో ఈ కేసులో 12 ఏళ్లపాటు నిషేధానికి గురయ్యాడు. 2009 నుంచి 2014 వరకు 89 అంతర్జాతీయ మ్యాచ్‌ల్లో 131 వికెట్లు పడగొట్టిన సొత్సోబే 2017లో ఎనిమిదేళ్ల నిషేధానికి గురయ్యాడు. వీరిద్దరితో పాటు మరో దేశవాళీ క్రికెట్ ఎథి మ్భలాటి సైతం ఇదే ఫిక్సింగ్ కేసులో అరెస్ట్ అయ్యారు. ఈ క్రికెటర్లు



రామ్‌స్లామ్ టీ20 టోర్నమెంట్‌లో దక్షిణాఫ్రికా మాజీ బ్యాట్స్‌మెన్ గులాం బోడి కారణంగా మ్యాచ్ ఫిక్సింగ్ ఉచ్చులో చిక్కుకున్నారు. ఈ కేసులో బోడికి ఐదేళ్ల శిక్ష పడింది.

# టెన్నిస్‌లో అదరగొట్టిన ధోనీ..



## 20 ఏళ్ల కుర్రాడిలా స్మాష్‌లు
## ఐపీఎల్ 2025కు ముమ్మరంగా ప్రాక్టీస్


**ముంబై:** టీమిండియా మాజీ కెప్టెన్ మహేంద్రసింగ్ ధోనీ ఐపీఎల్ 2025తో మళ్లీ మైదానంలో కనిపించనున్నాడు. వాస్తవానికి ఐపీఎల్ 2024తోనే క్రికెట్‌కు గుడ్‌బై చెబుతాడని అంతా భావించారు. కానీ అనూహ్యంగా అన్‌క్యాప్డ్ కోటాలో సీఎస్కే రిటైన్ జాబితాలో చోటు దక్కించుకున్న ధోనీ.. మరో సీజన్ ఆడేందుకు సిద్ధమవుతున్నాడు. దీంతో అతడి ఫ్యాన్స్.. ధోనీని మరోసారి స్టేడియంలో చూస్తామని సంతోషంలో ఉన్నారు. కానీ కొందరు ఫ్యాన్స్ మాత్రం మహీ ఫిట్‌నెస్‌పై ఆందోళన వ్యక్తం చేశారు. 43 ఏళ్ల ధోనీ మైదానంలో మునుపటిలో చురుగ్గా కదలగలడా అనే సందేహాలు వ్యక్తం చేశారు. కానీ ఆ ప్రశ్నలన్నిటినీ పటాపంచలు చేసే వీడియో ఒకటి బయటకు వచ్చింది.

ధోనీకి క్రికెట్‌తో పాటు టెన్నిస్ అంటే కూడా చాలా ఇష్టం. ఈ విషయాన్ని అతడు చాలా సార్లు చెప్పాడు. వీలు దొరికినప్పుడల్లా టెన్నిస్ కోర్టులోనే మహీ సమయం గడుపుతాడు. తాజాగా టెన్నిస్ ఆటగాడు సుమీత్ కుమార్‌తో కలిసి ఈ ప్లేయర్ టెన్నిస్ ఆడినట్లుగా ఉన్న వీడియో వెలుగులోకి వచ్చింది. ఇందులో ఏమాత్రం ఇబ్బంది లేకుండా 20 ఏళ్ల కుర్రాడి మాదిరిగా ధోనీ షాట్లు ఆడాడు.

జార్ఖండ్ టెన్నిస్ ఛాంపియన్‌షిప్ డబుల్స్‌లో తన జోడీగా ఉన్న సుమీత్‌తో కలిసి సరదాగా టెన్నిస్ ఆడాడు. ఈ వీడియోను చూసిన మహీ ఫ్యాన్స్.. మహీ ఇంకా 20 ఏళ్ల కుర్రాళ్లతో పోటీ పడేందుకు సిద్ధంగా ఉన్నాడని పేర్కొంటున్నారు. వచ్చే ఐపీఎల్ సీజన్‌లో అతడు తప్పకుండా రాణిస్తాడని జోస్యం చెబుతున్నారు.

# సింధుకు కాబోయే భర్త ఎవరు..?

## ఐపీఎల్‌తో అనుబంధం..





**హైదరాబాద్:** భారత బ్యాడ్మింటన్ స్టార్, డబుల్ ఒలింపిక్ పతక విజేత పీవీ సింధు త్వరలో పెళ్లి కూతురు కాబోతోంది. హైదరాబాద్‌కు చెందిన 29 ఏళ్ల వెంకట దత్త సాయిని సింధు మనువాడనుంది. వీరి వివాహం ఈనెల 22న ఉదయ్‌పూర్‌లో అంగరంగా వైభవంగా జరగనుంది. ఈ విషయాన్ని సింధు తండ్రి పీవీ రమణ వెల్లడించారు.


కాగా, సింధు పెళ్లి చేసుకునే వెంకట దత్త సాయి.. పోసిడెక్స్ టెక్నాలజీస్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా పనిచేస్తున్నారు. ఈ రెండు కుటుంబాలకు ఎప్పటినుంచో పరిచయం ఉంది. ఆ పరిచయం కాస్తా ఇప్పుడు బంధుత్వంగా మారబోతోంది. 'మా రెండు కుటుంబాలకు ఎప్పటి నుంచో పరిచయం ఉంది. కానీ నెల క్రితమే పెళ్లి ఖాయమైంది. జనవరి నుంచి సింధు వరుస టోర్నీలు ఆడబోతోంది. అందుకే సాధ్యమైనంత తొందరగా పెళ్లి చేయాలని భావించాం. డిసెంబర్ 22న పెళ్లి వేడుక జరిపించేయాలని ఇరు కుటుంబాలు నిర్ణయించుకుని ముహూర్తం పెట్టించాం. 24న హైదరాబాద్‌లో రిసెప్షన్ ఉంటుంది. వచ్చే సీజన్ చాలా ముఖ్యమైనది కాబట్టి సింధు త్వరలోనే ప్రాక్టీస్ కూడా మొదలుపెడుతుంది' అని ఆమె తండ్రి పీవీ రమణ తెలిపారు. ఇక డిసెంబర్ 20న సింధు పెళ్లి వేడుకలు మొదలు కానున్నాయి.

### వెంకట దత్త సాయి గురించి..

సింధు పెళ్లి ప్రకటనతో ఆమెకు కాబోయే భర్త గురించి నెటిజన్లు తెగ వెతికేస్తున్నారు. ఆయన ఎవరు, ఏం చదువుకున్నారు..? వంటి వివరాలను తెలుసుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. ఈ క్రమంలో వెంటక దత్త సాయి గురించి ఆసక్తికర విషయాలు మీకోసం.. హైదరాబాద్‌కు చెందిన వెంకట దత్త సాయి ఫౌండేషన్ ఆఫ్ లిబరల్ అండ్ మేనేజ్‌మెంట్ ఎడ్యుకేషన్ నుండి లిబరల్ ఆర్ట్స్ అండ్ సైన్సెస్‌లో డిప్లొమా పొందారు. 2018లో గ్యాడ్యుయేషన్ పూర్తి చేశారు. ఫ్లేమ్ యూనివర్సిటీ నుంచి అకౌంటింగ్, ఫైనాన్స్‌లో బీబీఏ పట్టా అందుకున్నారు. ఇక బెంగళూరులోని ఇంటర్నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీలో డాటా సైన్స్ అండ్ మెషీన్ లెర్నింగ్‌లో మాస్టర్స్ డిగ్రీ కూడా పూర్తి చేశారు.

ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)తోనూ అతడికి అనుబంధం ఉన్నట్లు తెలిసింది. ఇప్పటి వరకూ అందుబాటులో ఉన్న సమాచారం మేరకు.. జేఎస్‌డబ్ల్యూలో (జిందాల్ సౌత్ వెస్ట్) వెంటక దత్త సాయి తన కెరీర్‌ను మొదలు పెట్టినట్లు తెలిసింది. అక్కడ అతను సమ్మర్ ఇంటర్న్‌గా, ఇన్-హౌస్ కన్సల్టెంట్‌గా పనిచేశారు. తన విధుల్లో భాగంగా జేఎస్‌డబ్ల్యూ యాజమాన్యంలోని ఢిల్లీ క్యాపిటల్స్ జట్టుతోనూ కలిసి పనిచేసినట్లు తెలిసింది.

# పుష్ప2కి సుకుమార్ రెమ్యూనరేషన్ ఎంత?




ఇప్పుడు ఎక్కడ చూసినా పుష్ప2 పేరే వినిపిస్తోంది. ఈ మూవీలో ఎవరు ఎంత రెమ్యూనరేషన్ తీసుకుంటున్నారు.. అన్న విషయం ఇంట్రెస్టింగ్ గా మారింది. పుష్ప ఫస్ట్ పార్ట్ భారీ హిట్ కొట్టిన విషయం తెలిసిందే.

కలెక్షన్లు కూడా రికార్డు స్థాయిలో వచ్చాయి. దీంతో పుష్ప2 మీ విపరీతమైన హైప్ క్రియేట్ అయ్యింది. పుష్ప 2 కోసం అల్లు అర్జున్ ఏకంగా రూ.300 కోట్ల రెమ్యునరేషన్ తీసుకున్నాడని వచ్చిన పలు వార్తలు ఓ రేంజ్ లో షాకిచ్చిన సంగతి తెలిసిందే. అయితే పార్ట్ 2 కు సుకుమార్ ఎంత రెమ్యూనరేషన్ తీసుకున్నాడన్నది ఇంట్రెస్టింగ్ గా మారింది. ఈ సినిమాకి సుకుమార్ ఛార్జ్ చేసింది అక్షరాల రూ.150 కోట్లకు పైమాటే.. అని గాసిప్స్ వినిపిస్తున్నాయి. ఇది మాత్రమే కాకుండా పుష్ప 2 కి వచ్చే లాభాల్లోనూ సుకుమార్ వాటాదారుగా ఉన్నారు.

దీనితో అదొక ప్లస్ అని చెప్పాలి. కాగా పుష్ప పార్ట్ 1 కి సుకుమార్ నిర్మాణంలో చేయి వెయ్యలేదు కానీ పార్ట్ 2 కి మాత్రం మైత్రి మూవీ మేకర్స్ తో కలిపి సినిమా నిర్మాణంలో భాగస్వామ్యం అయ్యారు. సో ఒకవేళ లాభాలు వస్తే అది తనకి మరింత ప్రాఫిట్స్ అని చెప్పాలి. మొత్తానికి మాత్రం సుకుమార్ పుష్ప 2 కోసం ఊహించని మొత్తాన్నే పారితోషకం తీసుకుంటున్నారని చెప్పాలి.




# మేకింగ్ వీడియో వైల్డ్ ఫైర్

ప్రస్తుతం టాక్ ఆఫ్ ది నేషన్‌గా 'పుష్ప2' సినిమా ఎలాంటి హైప్ క్రియేట్ చేసిందో అందరికీ తెలిసిందే. ఈ సినిమాను దర్శకుడు సుకుమార్ తెరకెక్కించగా, ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ బాక్సాఫీస్ రికార్డులను బద్దలుకొట్టేందుకు రెడీ అయ్యాడు. ఇక ఈ సినిమా నుండి రిలీజ్ అయిన ప్రమోషనల్ కంటెంట్ ఈ మూవీపై హైప్‌ని పీక్స్‌కి తీసుకెళ్లాయి. ఇక సోమవారం రోజున జరిగిన ఈ చిత్ర ప్రీరిలీజ్ ఈవెంట్ గ్రాండ్ సక్సెస్ అయ్యింది. దీంతో చిత్ర యూనిట్ సంతోషం వ్యక్తం చేస్తోంది. కాగా, ఈ సినిమా నుండి మేకర్స్ తాజాగా మేకింగ్ వీడియోను రిలీజ్ చేశారు. 'పుష్ప2' కోసం చిత్ర యూనిట్ ఎంత కష్టపడ్డారో మనకు ఈ మేకింగ్ వీడియోలో కనిపిస్తుంది. అల్లు అర్జున్ చెప్పినట్లుగా ఈ సినిమా కోసం పుష్ప2 యూనిట్ మొత్తం ప్రాణం పెట్టారు. ఇలా మేకింగ్ వీడియో కూడా వైల్డ్‌ఫైర్ రేంజ్‌లో ఉందని ప్రేక్షకులు ఈ మేకింగ్ వీడియో చూసి కామెంట్స్ చేస్తున్నారు. ఇక ఈ సినిమాలో నేషనల్ క్రష్ రష్మిక మందన్న హీరోయిన్‌గా నటిస్తుండగా ఫహాద్ ఫాజిల్, రావు రమేష్, సునీల్, అనసూయ భరద్వాజ్ తదితరులు ఇతర ముఖ్య పా



# ఖరీదైన ఇంట్లో అద్దెకుంటున్న స్టార్ హీరోయిన్


సినీ సెలబ్రిటీలు ఏం తింటారు? ఎక్కడ ఉంటారు? ఎక్కడ షాపింగ్ చేస్తుంటారు. ఏ బ్రాండ్ వాడతారు. ఈ విషయాల మీద జనాలకు విపరీతమైన ఇంట్రెస్ట్ ఉంటుంది.

తాజాగా బాలీవుడ్ నటి శ్రద్ధా కపూర్ కు సంబంధించిన ఓ వార్త ఇప్పుడు తెగ చక్కర్లు కొడుతోంది. స్త్రీ 2 హిట్ తర్వాత శ్రద్ధ పేరు దేశవ్యాప్తంగా మారు మోగిన విషయం తెలిసిందే. పుష్ప2 మూవీలో స్పెషల్ సాంగ్ కు ఒప్పుకోకపోవడం.. నానితో ఆఫర్ ను తిరస్కరించడంతో ఆమె పేరు వినిపించింది.

ఇదిలా ఉంటే తాజాగా శ్రద్ధ ముంబయిలోని ఖరీదైన జుహు ప్రాంతంలో ఉన్న ఆ లగ్జరీ అపార్ట్ మెంట్ లో మూడో ఫ్లోర్ ను శ్రద్ధా కపూర్ అద్దెకు తీసుకుంది. ఆ ఫ్లాట్ కోసం నెలకు ఆమె చెల్లిస్తున్న రెంట్ అక్షరాలా 6 లక్షల రూపాయలు.

ఏడాది పాటు అందులో ఉండేందుకు అగ్రిమెంట్ చేసుకుంది శ్రద్ధా కపూర్. అంతేకాదు, ఏడాది అద్దెను (రూ. 72 లక్షలు) ఒకేసారి చెల్లించింది. అక్టోబర్ 16న ఈ అగ్రిమెంట్ పూర్తయింది.

# ఛత్రపతి మహారాజ్ గా రిషబ్ శెట్టి




కాంతారా సక్సెస్ తో రిషబ్ శెట్టి రేంజ్ మరో స్థాయికి వెళ్లిపోయింది. ఓ వర్గం ఆడియన్స్ ఆయనను ఓన్ చేసుకున్నారు. కాంతారా సక్సెస్ కావడంతో.. కాంతారా ప్రీక్వెల్ మీద ఇప్పుడు ఫోకస్ పెట్టారు. అయితే ఇప్పుడు రిషబ్ శెట్టికి సంబంధించిన ఓ క్రేజ్ అప్ డేట్ తెరమీదకు వచ్చింది. ఇప్పుడు మరో క్రేజీ ప్రాజెక్టును అనౌన్స్ చేశాడు. 'ఛత్రపతి శివాజీ మహారాజ్' చిత్రాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా తెరకెక్కించేందుకు రిషబ్ శెట్టి సిద్ధమయ్యాడు.

ఈ సినిమాను సందీప్ సింగ్ డైరెక్ట్ చేయనున్నాడు. ఈ మేరకు అనౌన్స్‌మెంట్ పోస్టర్‌తో అందరినీ అవాక్కయ్యేలా చేశాడు రిషబ్ శెట్టి. ఈ ప్రెస్టీజియస్ ప్రాజెక్టులో రిషబ్ శెట్టి శివాజీ మహారాజ్ పాత్రలో ఎలాంటి యాక్షన్‌ను తీసుకొస్తాడా? అని అభిమానులు ఆసక్తిగా చూస్తున్నారు. ఇక ఈ సినిమాను 2027 జనవరి 21న ప్రపంచవ్యాప్తంగా రిలీజ్ చేయబోతున్నట్లు మేకర్స్ వెల్లడించారు.

Printed , Published & Owned by GADDAMEDI BALARAJU, Printed, at YAGNA PRINTERS AND PUBLICATIONS # 18-105/4,Opp:SBI,Hanumanpet,Malkajgiri (M),Medchal-Malkajgiri District,Telangana State-500047 And Publishedat H. NO: 4-54-246,.Maqdum Nagar, Jagathgirigutta,IDA Jeedimetla,Balanagar Township,Medchal-Malkajgiri ,Telangana-500037 Editor : GADDAMEDI BALARAJU Cell: 9848802025 RNI.No. APTEL/2009/29786.